అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 336 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ గురువారం 24 అక్టోబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# గులాబీ పార్టీలో కీలక పోస్టు ఖాళీ

# వారి సమస్యలపై గళమెత్తేది ఎవరు..?

**అక్షర విజేత, తెలంగాణ**

పదేళ్ల పాటు తెలంగాణలో తిరుగులేని పార్టీగా కొనసాగిన బీఆర్ఎస్ పార్టీకి.. ఇప్పుడు అధ్యక్షుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది. లక్షలాది జనంతో నిండిపోయిన పార్టీలో.. ఎవరికి ఏ పదవి ఇవ్వాలో తెలియక సతమతం అయిన సందర్భాలు ఉన్నాయి. కానీ.. ఇప్పుడు కీలక పోస్టుకు ఓ నేత దొరక్కపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పదేళ్లలోనే పార్టీలో ఈ పరిస్థితి రావడంపై కేడర్‌లోనూ ఆందోళన కనిపిస్తోంది.

బీఆర్ఎస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలి పోస్టు ప్రస్తుతం ఖాళీ అయింది. పార్టీకి 60 లక్షల మహిళల సభ్యత్వాలు ఉన్నాయని ఆ పార్టీ నేతలు గొప్పగా చెబుతున్నప్పటికీ.. వారిలో ఓ సమర్థురాలైన అధ్యక్షురాలు లేకుండా పోయారా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ తరఫున మహిళల గళం వినిపించే వారు కరువయ్యారు. ఇంత సీనియర్ పార్టీ అయినప్పటికీ మహిళా విభాగాన్ని ఎందుకు బలోపేతం చేయడం లేదన్న అనుమానాలూ కేడర్‌లో కలుగుతున్నాయి.

రాష్ట్రంలో కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి పది నెలలు అవుతోంది. ఈ పది నెలల కాలంలో రాష్ట్రంలో మహిళలపై 1,900 లైంగికదాడులు జరిగాయని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కానీ.. ఇంతవరకు మహిళల పక్షాన వాయిస్ వినిపించేందుకు మహిళా అధ్యక్షురాలు లేకుండాపోయారు. గతంలో మహిళా అధ్యక్షురాలిగా పనిచేసిన గుండు సుధారాణి గతేడాది పార్టీకి, అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. దాంతో అప్పటి నుంచి ఆ పదవి ఖాళీ గానే ఉంది. ఇప్పటివరకు ఆ పోస్టు భర్తీపై అధిష్టానం పెద్దలు దృష్టి సారించడం లేదు.

కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లోనూ ప్రధానంగా ఒకటి మహాలక్ష్మి స్కీమ్ ఉంది. ఈ పథకం ద్వారా ప్రతీ మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రకటించింది. కానీ.. పది నెలలైనా ఇంకా ఆ పథకం అమల్లోకి రాలేదు. దీనికితోడు మహిళలపై దాడులు పెరుగుతున్నాయని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అసలు నాయకురాలు లేకపోవడంతో అటు లైంగిక దాడులపై, ఇటు మహాలక్ష్మి పథకంపై ప్రశ్నించే వారు కరువయ్యారని పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మహిళల సమస్యలపైనా మాట్లాడే వారు కరువయ్యారు. ఐదు నెలలుగా అధ్యక్ష పోస్టు ఖాళీ ఉన్నప్పటికీ పార్టీ నేతలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. వీలైనంత తొరగా కమిటీని వేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా గులాబీ అధినేత ఈ విషయంలో ఏదైనా చర్యలు తీసుకుంటారో చూడాలి.




# నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గ్రామల అభివృద్ధే తన ధ్యేయం మని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**-అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ఆత్మీయ సమ్మేళనం**



**అక్షర విజేత, తాండూరు** తాండూరు నియోజకవర్గం లోని బషీరాబాద్,యాలాల్ మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బుధవారం బషీరాబాద్ మండలంలోని మైల్వార్ గ్రామంలో బస్ షెల్టర్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. కర్ణాటక సరిహద్దు ప్రాంతం అయిన బషీరాబాద్ మండలంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, ఎన్నికల సమయంలో మైల్వార్ గ్రామానికి బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు శంకుస్థాపన చేయడం జరుగుతుందని, అలాగే గ్రామంలో ప్రధాన సమస్యలు అయిన డ్రైనేజీ, రోడ్ల ఏర్పాటుకు త్వరలో నిధులు మంజూరు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని అన్నారు..

అలాగే మైల్వార్ గ్రామానికి ప్రధాన చెరువు అయిన అక్కలమ్మ చెరువును గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే తాత్కాలికంగా మరమ్మతులు చేయించడం జరిగిందని, త్వరలోనే అక్కలమ్మ చెరువు సమస్యను పరిష్కరిస్తామని అన్నారు..వానాకాలంకు సంబంధించిన వడ్ల కొనుగోలు కేంద్రాలు త్వరలోనే ప్రారంభిస్తామని, ఈసారి ప్రత్యేకంగా సన్న రకం, దొడ్డు రకం వడ్లకు ప్రత్యేకంగా సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం యాలాల్ మండలం హాజీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు.

గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసి తప్పుడు జీవోలు ఇచ్చిందని, ఆ పనులు చేసిన కాంట్రాక్టర్లు అప్పుల పాలయ్యారని, ప్రస్తుతం మన ప్రభుత్వంలో అలా కాకుండా ఆర్థిక శాఖ ఆమోదంతో పరిపాలనా పరమైన అనుమతులతో నియోజకవర్గానికి సుమారు 230 కోట్ల రూపాయలు రహదారుల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేయడం జరిగిందని, అదే విధంగా త్వరలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు..

కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తో పాటు సుమారు 100 మంది బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామంలో అందరూ కలిసి కట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు..

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు మనోహరన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం యాలాల్ మండలం హాజీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు.

# పోలీస్ అమరుల కు ఘన నివాళి

**– సీఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్సైలు సతీష్ గౌడ్, సంతోష్**



**అక్షర విజేత మరిపెడ:-** సంస్మరణ దినోత్సవం వేడుకలను బుధవారం మరిపెడ మండల కేంద్రంలో భారీగా ర్యాలీతో వెళ్లి కార్గిల్ సెంటర్ లో ఘనంగా అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి సీఐ రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకోస విదినిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. విధి నిర్వహణ లో ప్రజల రక్షణ కొరకు నిరంతరం కృషి చేస్తున్న పోలీసులకు ప్రజల సహకారం ఎంతైనా అవసరమని తెలిపారు.

శాంతి పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగ స్వాములేనని అందుకు ముఖ్యంగా యువత ముందుండాలని,ఎటువంటి దురలవాట్లకు లోను కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సతీష్ గౌడ్ సంతోష్ , చిన్న గూడూరు ఎస్సై ఝూన్సీ , సిరోల్ ఎస్సై నాగేష్ లతో పాటు విద్యార్థులు, ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### పేద ప్రజల పక్షపాతి దర్గారావుకు

# ఘన నివాళులు అర్పిస్తున్నట్టు

**-బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** బుధవారం నాడు పాలకవీడు మండలంలోని నర్లెంగుల గూడెం గ్రామంలో గుండ్లపాడు మాజీ సర్పంచి, మున్నూరు కాపు సంఘం మరియు బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు మలమంటి దర్గారావు దశదిన కార్యక్రమానికి హాజరై... ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ....

నిరంతరం పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఒక సర్పంచ్ గా ఈ ప్రాంతంలో ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని, కుల మత రాజకీయ భేదాలు లేకుండా తన దగ్గరికి వచ్చిన వారిని ఆదుకొనడంలో ముందుండేవారని తన జాతి జనం కొరకు నిరంతరం తపించేవాడని ఆయన కొనియాడారు.

కార్యక్రమములో మేళ్లచెరువు మాస్ ఎంపీపీ పాలేటి రామారావు, బిజెపి రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, మలమంటి వీరనారాయణ ఏఐవైఎఫ్, జిల్లా అధ్యక్షులు చిలక రాజు శ్రీను చీరాల వెంకటేశ్వర్లు, నాయకులు సాముల మట్టారెడ్డి ఏఐటీయూసీ నాయకులు ఊదర వెంకన్న సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్ మరియు పరికె భరత్ తురక వెంకటేశ్వర్లు దొంతగాని నాగేశ్వరరావు పాల్గొన్నారు

# బాణామతి వస్తుందనే నెపంతో ఇంటి నుంచి వెళ్లగొట్టిన కుమారుడు, కోడలు, మనమండ్లు,

**-వీధిన పడిన వృద్ధ దంపతులు ఇంటి నుంచి వెళ్ల గొట్టిన వైనం**

**-విలేకరుల సమావేశంలో వెల్లడించిన వృద్ధ దంపతులు**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** జిల్లా కేంద్రం బాణామతి వస్తుందనే నెపంతో కుమారుడు, కోడలు, మనుమండ్లు ఇంటి నుంచి వెళ్లగొట్టిన వైనం ఆత్మకూర్ ఎస్ మండలం కందగట్ల గ్రామంలో చోటుచేసుకుంది. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అర్రూరు నరసయ్య, భార్య అర్రూరు అనసూర్య, కందగట్ల గ్రామంలో వేరే నివాసం ఉంటున్నప్పటికీ ఇంటిలో ఉండొద్దని గత రాత్రి గృహనిర్బంధం చేసి భౌతికంగా కొట్టి మంగళవారం రాత్రివెళ్లగొట్టారని వృద్ధ దంపతులు కన్నీరు మున్నీరై విలపించారు. తనకు ఉన్న ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ని కూడా కుమారుడే సేద్యం చేసుకుంటున్నాడని గత మూడేళ్లుగా ఎలాంటి ధాన్యము భుక్తము ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పెద్దమనుషుల సమక్షంలో సీజన్ కి ఐదు వేల రూపాయలు, పుట్టెడు వడ్లు ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ ఇవ్వడం లేదని వాపోయారు. పైగా భౌతికంగా మానసికంగా క్షోభకు గురి చేస్తున్న కుమారుడు, కోడలు, మనుమండ్లపై, చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆర్డీవో వేణుమాధవ్ కు వినతిపత్రం అందజేశారు .

# మత్స్యకార ముదిరాజులను బీసీ ఏ గ్రూపులో చేర్చాలి



**అక్షరవిజేత పెబ్బేర్** మత్స్యకార ముదిరాజులను బిసి డి గ్రూపు నుండి బి సి ఏ గ్రూపులోకి మార్చాలని మండల ముదిరాజ్ సంఘ నాయకులు బుదవారం విలేఖరుల సమావేశంలో డిమాండ్ చేశారు. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలొ జి ఓ నం. 13 తో ముదిరాజులను బీసీ డీ గ్రూప్ నుండి ఏ గ్రూప్ లోకి మార్చడం జరిగింది కానీ ఆనివార్య కారణాలవల్ల మళ్లీ బి సి డి గ్రూపులోకి మార్చారన్నారు. అదేవిధంగా 2023 తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పార్టీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ముదిరాజులను బిసి డి గ్రూపు నుండి బి సి ఏ గ్రూపులోకి మార్చుతానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చే విధంగా మత్స్యకార ముదిరాజులను బి సి డి నుండి బి సి ఎ గ్రూపు లోకి మార్చాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బి సి గణన చేపట్టితే మత్స్య కార ముదిరాజు కులస్తులు మీ ఇంటి దగ్గర వచ్చిన సర్వే అధికారి వృత్తి పరంగా ఎ వృత్తి అని అదిగితే చేపలు పట్టడం వృత్తి గా చెప్పాలని తెలిపారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ వచ్చిన తర్వాత తెలంగాణా మొన జరిగిన డి ఎస్ సి లో బి సి లకు అన్యాయం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకార ముదిరాజ్ కులస్తులు గోనెల బాలస్వామి, చింతకాయల కురుమూర్తి, గోనెల సహదేవుడు, సోప్పరి బీచ్ పల్లి, మహేష్, ఎల్లయ్య, శ్రీనివాసులు, శాంతన్న, అనంద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్దుల ఆదరణ దినోత్సవం

**అక్షర విజేత నంగునూర్:-** సిద్దిపేట పట్టణ కేంద్రంలో పి ఆర్ టి యు భవనంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలోని బాలవికాస స్వచ్ఛంద సంస్థ పనిచేసే గ్రామాల్లో ఉన్న బిడ్డలు కొడుకులు లేని 20 మంది అనాధలు వృద్ధులను అక్కున చేర్చుకొని బుధవారం రోజు వారందరినీ ఒక చోటకు చేర్చి వారి సాధక బాధలు తెలుసుకొని భోజనలు ఏర్పాటుచేసి నిత్యవసర సరుకులు బట్టలు దుప్పట్లు బియ్యం బ్రెడ్ ప్యాకెట్స్ ఫ్రూట్స్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలవికాస మహిళ కోఆర్డినేటర్స్ అన్నమేరి, సుజాత మాట్లాడుతూ బాలవికా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 1200 మంది అనాధ వృద్ధులను అక్కున చేర్చుకొని ప్రతి సంవత్సరం ప్రతి సెంటర్లో నిత్యవసర సరుకులు బట్టలు దుప్పట్లు ఫ్రూట్స్ తదితర సామాగ్రి అందించడం జరుగుతుందని అదేవిధంగా సిద్దిపేటలో కూడా బుధవారం రోజు పీఆర్టీ భవన్లో అనాధ వృద్ధుల పండుగ ఏర్పాటు చేసి వారికి ప్రేమను పంచడం జరిగింది మంచి భోజన సదుపాయం కల్పించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో దాతలు చలారం రాజశేఖర్ రెడ్డి చల్లారం సురేందర్ రెడ్డి చల్లారం నరసింహారెడ్డి , బాలవికాస మహిళా కోఆర్డినేటర్లు సుజాత, అన్న మేరి, లక్ష్మి షా మెంబర్స్ వృద్ధులు తదితరులు పాల్గొన్నారు




# రాంపెక్స్ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం



**అక్షర విజేత పటాన్చెరు** పారిశ్రామికవాడలోని ర్యాంపెక్స్ పరిశ్రమ కార్మికులకు రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 9,100/- రూపాయల మెరుగైన వేతన ఒప్పందాన్ని కుదిర్చారు. ఈ మేరకు బుధవారం ఒప్పంద పత్రాలను కార్మిక శాఖ అధికారి రవీందర్ గారి సమక్షంలో పరిశ్రమ కార్మికులకు అందజేశారు. కార్మిక సంక్షేమానికి కృషి చేస్తున్న నాయకులు వరప్రసాద్ రెడ్డి గారికి పరిశ్రమ కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పరిశ్రమ కార్మికులు కార్మిక శాఖ అధికారి రవీందర్'ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ కార్మికులు కాలి రాజు గారు, సంపత్ గారు, కొండల్ రెడ్డి గారు, ప్రసాద్ గారు, జితేందేర్ సింగ్ గారు, శ్రీనివాసులు గారు, సుంకన్న గారు, వెంకటేష్ గారు, పరిశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం

**-బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** నల్గొండ జిల్లా రామన్నపేట మండలంలో అంబుజా సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా మిత్రుల సమావేశంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ రామన్నపేటలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజలు అభిప్రాయం చెప్పారు ప్రజాభిప్రాయ సేకరణలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ను అరెస్టు చేశారుఅంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వస్తే రామన్నపేట మండలం కకావికలం అవుతుంది అదానీ ఆధ్వర్యంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలని చూస్తున్నారు. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వస్తే రామన్నపేట మండలంలో మూగజీవా లకు గడ్డి దొరకదు అవసరం అయితే మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి. కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులు కడుతుంటే అడ్డం పడ్డ కోదండరాం ఎందుకు మాట్లాడటం లేదు. మూసీపై కోదండరాం ఎందుకు మాట్లాడటం లేదు హరగోపాల్ ఎందుకు ప్రభుత్వ నిర్ణయాలపై తన గొంతు విప్పడం లేదు. పదవుల కోసమే మేధావులు తమ గొంతును విప్పడం లేదా దామగుండం, రామన్నపేట సిమెంట్ ఫ్యాక్టరీతో మూసీ నది కాలుష్యం అవుతుంది. నల్గొండకు మూసీ ద్వారా త్రాగునీరు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఎట్లా కడతారు. మోడీకి బీ టీమ్ గా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోంది. తెలంగాణలో మోడీ, రేవంత్ మిలాఖత్ స్పష్టం అవుతోంది. వాల్మీకి స్కామ్ లో కర్ణాటక నేతలపై చర్యలు తీసుకున్న ఈడీ తెలంగాణలో ఎందుకు విచారణ చేయలేదు. రామన్నపేటలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టకుండా చివరి వరకు అడ్డుకుంటాం అని తెలియజేశారు.

### ప్రభుత్వ వడ్ల కొనుగోలు

# సెంటర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-కాంగ్రెస్ రాష్ట్ర టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి**



**అక్షర విజేత నంగునూరు:-** నంగునూరు మండలం రాంపూర్, గట్ల మల్యాల, అంక్సాపూర్, ఖాతా, ముండ్రా, రాజోల్ పేట, గ్రామంలో ఐకెపి సెంటర్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో సరిత ఎంపీడీవో లక్ష్మప్ప ఆర్ఐ మరియు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాగుల కృష్ణ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, నంగునూరు మండలం ఉపాధ్యక్షులు రమేష్, బాలయ్య, దాసరి కిషన్, తిప్పని రమేష శ్రీనివాస్ రెడ్డి వెంకటేష పుల్లూరి రాజు రంగు అశోక్ గౌడు బాలయ్య బండరు రాజు శ్రీనివాస్ రెడ్డిమరియు రైతులు పాల్గొనడం జరిగింది

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని

**-ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్**




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** ఆదేశాల మేరకు తేదీ 25.10.2024 (శుక్రవారం) న మెగా రక్తదాన శిబిరాన్ని సూర్యాపేట జిల్లా పోలీస్ హెడ్ కోటర్స్ నందు నిర్వహిస్తున్నారు. కాబట్టి సూర్యాపేట పట్టణ ప్రజలు మరియు పరిసర ప్రాంత గ్రామాల యువత ఇట్టి రక్తదాన శిబిరం లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలియజేస్తు పోలీస్ కళాబృదం ద్వారా రక్తదాన శిబిరం పై ప్రజలకు, యువతకు కళారూపాల ద్వార అవగాహన కల్పించడం జరిగింది

# గల్లంతయిన వెంకటేశ్వరరావు మృతదేహం లభ్యం



**అక్షర విజేత ఎర్రుపాలెం:** చేపల వేటకు వెళ్లి గల్లంతయిన రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు మృతదేహం బుధవారం బనిగండ్లపాడు కట్టలేరు బ్రిడ్జి సమీపంలో కనుగొన్నారు. ఎర్రుపాలెం మండలం రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన గంతాల వెంకటేశ్వరరావు(30) మంగళవారం చేపల వేట కెళ్ళి ప్రమాదానికి గురైన విషయం విధితమే. నిన్నటి నుంచి పోలీసుల ఆధ్వర్యంలో గజ ఈతగాళ్ల ముమ్మర గాలింపు చర్యల్లో భాగంగా నేడు శవం లభ్యం అయినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ శవాగారానికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# ఘనంగా కొమరం భీమ్ 84 వ వర్ధంతి వేడుకలు

**- కొమరం భీమ్ పోరాటం వల్లనే ఆదివాసి ల బతుకుల్లో వెలుగులు.**

**-మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఐటిడిఏ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలి.**

**-పాత మాడ ఆఫీసును పున: ప్రారంభించాలి.**



**అక్షర విజేత,మహాదేవపూర్ :** కొమరం భీమ్ పోరాటం వల్లనే ఆదివాసీల బతుకుల్లో వెలుగులు అని ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆదివాసి జేఏసీ జిల్లా అధ్యక్షులు గురుసింగా బాపు అన్నారు బుధవారం జయశంకర్ జిల్లా భూపాలపల్లి మహాదేవపూర్ మండల కేంద్రంలోని కొమరం భీం 84 వ వర్ధంతి సందర్భంగా కొమరం భీం విగ్రహానికి ఏటూరునాగారం ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి భీమ్రావు అధికారి మరియు మహాదేవపూర్ నాయబ్ తాసిల్దార్ కృష్ణ మండల పరిషత్ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నివాళి అర్పించి పూల మాల వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మరియు పాలకులు పట్టించుకోవడంలేదని ఈ ప్రాంతంలో ఐటీడీఏ ఆఫీసును ఏర్పాటు చేయాలని పాత మాడ ఆఫీసును పున: ప్రారంభించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏ టి డి ఓ క్షేత్రయ్య మహాదేవపూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ ఏ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి మాడే కుమార్ ఆదివాసి జిల్లా అధ్యక్షులు జయశంకర్ భూపాలపల్లి తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కుడిమేత సమ్మయ్య మరియు తదితరులు ఉన్నారు

# బిజెపి కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మారంగా నిర్వహించాలి

**-బిజెపి మెదక్ పార్లమెంట్ సభ్యులు**

**- మాధవనేని రఘునందన్ రావు**



**అక్షర విజేత నంగునూరు:-** రాష్ట్రంలో ఉన్న 17 పార్లమెంట్ నియోజక వర్గాల్లో సభ్యత్వ నమోదు లో భాగంగా సిద్దిపేట పార్లమెంటు నియోజకవర్గం మూడో స్థానంలో ఉందని దీన్ని మొదటి స్థానంలోతీసుకురావడానికి బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఈ మేరకు నంగునూర్ మండల కేంద్రంలో జరిగిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎంపీ రఘునందన్రావుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి మంచి స్పందన లభించిందని ప్రజల నుంచి వచ్చిన కొన్ని అంశాలు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభించలేదని కొన్నిచోట్ల కొబ్బరికాయలు కొట్టిన ప్రాక్టికల్ గా ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ విషయంపై పిడి డిఆర్డిఏ తో మాట్లాడడం జరిగిందని తేమ శాతం 14 శాతం దాటాలని చూస్తున్నామని తెలిపారని వెంటనే ఒకటి రెండు మూడు రోజుల్లో కొనుగోలు ప్రారంభం చేస్తామని తెలిపారని అన్నారు. నంగునూరు మండల పరిధిలో పలు గ్రామాలలో తారు రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నట్లు నూతనంగా రోడ్లు కావాలని గ్రామ పెద్దలు తెలిపారని అన్నారు. పార్టీ సభ్యత నమోదు తో పాటు ప్రజల సమస్యలను తెలుసుకున్నామన్నారు. ఈ మేరకు పలువురు నాయకులు ఎంపీ రఘునందన్ రావు సమక్షంలో బిజెపిలోచేరారు.ఈకార్యక్రమంలోమండల అధ్యక్షుడువెంకట్రామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు. పి తిరుపతి రావు, జిల్లా కిసనమోర్చా ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి పప్పు సురేందర్ రెడ్డి, బండి సతీష్, సీనియర్ నాయకులు వి రాజినికర్ రెడ్డి, యదమల్లు, మరియు సతీష్,నరేష్ ,బూర్గు శ్రీనివాస్, జె రజినీకర్ రెడ్డి పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయండి

**-వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ గుంతేటి**



**అక్షరవిజేత తిరుమలాయపాలెం** నవంబర్ నెలలో మాలల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య పిలుపునిచ్చారు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను పునర్ పరిశీలించాలని కోరుతూ రాష్ట్ర స్థాయిలో జరుగుతున్నటువంటి పోరాటాలను జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేస్తూ ఖమ్మం జిల్లాలో ఉండబడినటువంటి అన్ని మాల పల్లెలకు తెలియజేయాలని అన్నారు నవంబర్ నెలలో జరుగు మాలల సింహ గర్జన మీటింగ్ ను జయప్రదం చేయాలని ఆ మీటింగ్ కు రాష్ట్ర నాలుమూలల నుండి లక్షలాది మాల ప్రజలు కథలాలని పిలుపునిచ్చారు అనంతరం కార్యక్రమాలు చేయుటకు గాను ఈ క్రింద పేర్కొబడిన వారిని కో కన్వీనర్స్ ని ఎన్నుకోవడం జరిగింది.

మోటపోతుల బాబురావు, దామల సత్యనారాయణ గుమ్మడి కనకరాజు తొగరు భాస్కర్ కామా సంపత్ కుమార్ మేక తోటి కాంతయ్య కొర్లపాటి చిరంజీవి. చింతల రవి. లతోపాటు మాల మహానాడు నాయకులు లింగాల రవికుమార్ మూడుసు జాకోబ్ జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ కామా ప్రభాకర్ కొట్టే నాగేంద్రబాబు జెట్టి నవీన్ బాబు గొట్టె ముక్కల శ్రీను కట్టుకూరి నరసింహారావు నీరుడు రాంబాబు

# డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**అక్షర విజేత: చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో కాజా మొయినుద్దీన్ ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు సెంటర్ కు నాణ్యమైన వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు.ఏ గ్రేడ్ వరిధాన్యం ధర 2320,సాధారణ వడ్లకు 2300,సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని వారు తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రమ్యశ్రీ,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి,మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్,మాజీ ఎంపీటీసీ ఏలేటి రవీందర్ రెడ్డి, డిసిఎంఎస్ నిర్వాహకులు చీల లక్ష్మారెడ్డి,ఎండి కుతుబుద్దిన్,పచ్చిమట్ల జగన్, హమాలీ సంఘం అధ్యక్షులు బోడకుంట రవి,ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు బొట్టు సంపత్ గ్రామ పంచాయితీ కార్యదర్శి మౌనిక, మల్లేశం,రాజయ్య,బాలరాజు,మాధవ రెడ్డి,బాబు,సంపత్, శ్రీను,ఇతర రైతులు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా పోలీస్..

**- రక్తదాన శిబిరం లో పాల్గొనండి.**

**- అత్యవసర సమయంలో ప్రాణదాతలు కండి.**

**-సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా నిర్వహిస్తున్న సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈనెల 25 వ తేదీ శుక్రవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని, ఈ కార్యక్రమంలో ఆరోగ్యవంతమైన యువత, ప్రజలు పాల్గొని శ్వచందంగా రక్తదానం చేయాలని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ కోరారు. మీరు చేసే రక్తదానం అత్యవసర సమయాల్లో ఇతరులకు ప్రాణదానం అవుతుంది అని ఎస్పి అన్నారు. రక్తదానం చేసే వారు శుక్రవారం రోజున ఉదయం పుష్టికరమైన ఆహారం తీసుకుని 9 గంటల వరకు సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం కు రావాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు.

స్థలం : సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం, ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల రోడ్డు, సూర్యాపేట టౌన్.

సమయం : 25వ తేది శుక్రవారం ఉదయం 9 గంటలకు.

# పింగళి శ్రీపాల్ రెడ్డి ని బారీ మెజారిటీతో గెలిపించాలి

**- పిఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి**




**అక్షర విజేత మరిపెడ:-** వరంగల్-నల్గొండ-ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలలో పిఆర్టీయూ సంఘ అభ్యర్థి, రాష్ట్ర సంఘ అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి, లింగాల మహేష్ గౌడ్ ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎన్నో ప్రభుత్వ ఉత్తర్వులు తీసుకొచ్చిన సంఘం పిఆర్టీయూ అని అన్నారు.మరిపెడ మండలంలోని అన్ని సీతారాంపురం,మరిపెడ,గుండెపుడి,తానంచర్ల,వీరారం,ఎల్లంపేట,చిల్లంచర్ల,రామాపురం ఉన్నత పాఠశాలల్లో పిఆర్టీయూ సంఘం ఆధ్వర్యంలో యం.యల్.సి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు గుగులోత్ అర్జున్ నాయక్,రాంమోహన్, లింగయ్య,సునీల్,యాకయ్య,సరోజ,గుర్రం.వెంకన్న,ప్రసాద్,గుగులోత్ వెంకన్న,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే



**అక్షర విజేత పిట్లం** తెలంగాణ అసెంబ్లీలో జరిగిన పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో
మంత్రి శ్రీధర్ బాబు,శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,కమిటీ చైర్మన్ షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది..

కమిటీ సభ్యునిగా మొదటిసారి ఈ సమావేశానికి హాజరైన సందర్బంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేశారు..

ఈ సమావేశంలో ఇతర ఎమ్మెల్యేలు, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు..

# సంగెం మండల కేంద్రంలో ఘనంగా వరంగల్ జిల్లా టైగర్ కొండా మురళి జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు బిసి నాయకులు**



**అక్షరవిజేత సంగెం** వరంగల్? జిల్లా సంగెం మండలం లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో మురళి అభిమానులు అరటి పండ్లు, పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి బాణ సంచాలు పెంచి అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లను అందజేశారు. స్థానిక సంగం శివాలయం దేవాలయంలో కొండా మురళి దంపతుల పేర్లమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిద్దరూ కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసి ఎన్రోల్ సభ్యులు కడారి శ్రీనివాస్ యాదవ్, జిల్లా కడిదేలా కట్టస్వామి యాదవ్, మందాటి లక్ష్మారెడ్డి, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మెట్టుపల్లి ఏలీయా,అల్లెపు శ్యాంసుందర్,తెలంగాణా బిసి ప్రజా సంఘం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్,మండల నాయకులు చేవ్వ మొగిలి యాదవ్,సంగేఓ గ్రామ మాజి సర్పంచ్ గుండెటి ఎల్లయ్య,రాయపురం మల్లయ్య,నాయకులు చోళ్ళేటి తిరుపతి రెడ్డి,బొజ్జ మధు,కడిదేలా రామరావు యాదవ్,నాలం రాములు, కావటి రాజు యాదవ్, గుగులోత్ శంకర్ నాయక్,కొత్తగూడెం డీలర్ వాసం సాంబయ్య,గడ్డల ఎల్లన్న,అల్లెపు కిట్టు,చంటి,కొండి విష్ణు,నల్లగొండ రాకేష్,సాయి,పోడేటి బాబు,బొమ్మ ఆనందం గౌడ్,చిర్ర విరస్వామి, మెట్టుపల్లి స్వామి,బొజ్జం శ్రవణ్,ఉడుత అనీల్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# కంటి తుడుపు చర్యలు చేపట్టిన పంచాయతీ సిబ్బంది

**-ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే పట్టించుకోని అధికారులు**



**అక్షరవిజేత తిరుమలాయపాలెం** మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాల సమీపంలో చికెన్ షాపులను ఏర్పాటు చేసి వాటి వ్యర్థాలను విద్యా సంస్థల్లోకి వదలడంతో తద్వారా వచ్చే దుర్గంధంతో విద్యార్థులు విష జ్వరాల బారిన పడుతున్నారని ఆ చికెన్ దుకాణాలను తొలగించాలని కోరుతూ విద్యార్థులు,గ్రామస్తులు జిల్లా ఉన్నతాధికారులకు పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికెన్ వ్యర్థాల దుర్వాసనతో విష జ్వరాలు చర్మవ్యాధులు అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయని విద్యార్థులు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం పై ఆయా పాఠశాల,కళాశాల ప్రధానోపాధ్యాయుల కి ఫిర్యాదు చేశామన్నారు.ఆర్అండ్ బి పరిధిలోని ప్రభుత్వ స్థలంలో గ్రామ పంచాయితి అనుమతులు లేకుండానే దుకాణాలను పెట్టుకుని లక్షల రూపాయల ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. చికెన్ షాప్ లో ఉన్న వద్దనే గ్రామంలోకి వెళ్లే మిషన్ భగీరథ నీళ్లు వదిలే గేట్ వాళ్ళు ఉన్నాయని అవి కూడా కలుషితమవుతున్నాయని ఆరోపించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో లక్షల రూపాయలు పెట్టి నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ సొసైటీ ఆధ్వర్యంలో 70 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభానికి నోచుకోవట్లేదని ప్రభుత్వ స్థలంలో ఎలాంటి రుసుము చెల్లించకుండా లక్షల రూపాయలు దండుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న షాపులను ఖాళీ చేస్తే కొత్తగా నిర్మించిన కాంప్లెక్స్ లోకి గ్రామపంచాయతీ కాంప్లెక్స్ లోకి షాపులను తరలించడం ద్వారా గ్రామ పంచాయతీకి ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని గ్రామస్తులు తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ పివి.రామకృష్ణ కి ఫిర్యాదు అందజేశారు.ఫిర్యాదు స్వీకరించిన తహసిల్దార్ పివి.రామకృష్ణ దుకాణదారులు కి నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని పంచాయితి కార్యదర్శికి ఆదేశాలు ఇవ్వటంతో పంచాయతీ కార్యదర్శి చర్యలు చేపట్టబోతే గ్రామంలో ఉన్న పెద్దమనుషుల దగ్గరికి వెళ్లి కొందరు వారి సమస్యను విన్నవించుకున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా గ్రామపంచాయతీ ఆదాయానికి భారీ గండి పడుతుందని అంటున్నారు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు చామకూరి శరత్,ఎస్ కే పాషా,ప్రశాంత్,జగదీష్,రామ్,నరేష్,తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా కేంద్రంగా జరిగే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర రెండోవ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పిలుపు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** ఈనెల 25. 26. 27 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంగా జరగనున్న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర రెండోవ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పిలుపునిచ్చారు బుధవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలం బరాఖత్ గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశాని ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా హామీలు అమలు చేయాలని ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తున్న ఉద్యమకారుకులపై అక్రమ కేసులు బనాయించి ముందస్తు అరెస్టులు చేయించి ఉద్యమాలను అణచివేసే కుట్రలు చేస్తుందని అసెంబ్లీ ఎన్నికల్లో నాడు పీసీసీ అధ్యక్షుని హోదాలో అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000కు పెంచుతామని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని అనేక హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి వరకు వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా వికలాంగుల సమాజాన్ని అణచివేసే కుట్టలు కుతంత్రాలు చేస్తున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలను ఎదుర్కొనేందుకు గాను సమస్త తెలంగాణ వికలాంగుల సమాజం అంతా ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ కేంద్రంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు గాను నల్గొండ కేంద్రంగా మూడు రోజులపాటు జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యమ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని తొలి రోజు సంఘం జాతీయ గౌరవ అధ్యక్షురాలు పి.సిఎస్ చిలుకూరు మాజీ డైరెక్టర్ గిద్దె భాగ్యమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపిన ఆయన నల్గొండ జిల్లా ఇంచార్జ్ కుర్ర గోపి యాదవ్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక మత్స్యగిరి అధ్యక్షతన మూడు రోజులపాటు జరిగే ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో హక్కుల సాధనకై ఉద్యమ కార్యాచరణలను రూపొందించుకొని భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటించడం జరుగుతుందని ఈ కార్యవర్గ సమావేశాలకు సంఘం రాష్ట్ర నాయకులు అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు జిల్లాల ఇన్చార్జిలు అందరూ విధిగా హాజరై సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదనమోహన్ రెడ్డి బీసీ సంఘం నాయకులు చల్లా బ్రహ్మం మైనార్టీ సెల్ నాయకులు షేక్ ఖాసిం ఎస్టీ సెల్ నాయకురాలు బానోతు సుజాత తదితరులు పాల్గొన్నారు

# వీరభద్రస్వామికి ప్రత్యేకపూజలు చేసిన కిసాన్ పరివార్

**-దేవాలయ అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందజేస్తాం. - కిసాన్ పరివార్ సీఈవో వివేక్ పల్లవి దంపతులు**



**అక్షర విజేత మరిపెడ (కురవి):-** కూరవి మండల కేంద్రంలో ని అత్యంత మహిమాన్వితమైన శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉంది అన్నారు, అమ్మవారి కృప మా పైన,డోర్నకల్ నియోజకవర్గ ప్రాంత ప్రజలపైన ఎళ్ళవేళలా వీరభద్ర స్వామి ఆశీస్సులు ఉండాలి అని వేడుకున్నారు, ప్రజలకు కష్టం వస్తే, అవసరం ఏర్పడితే ఖచ్చితంగా కిసాన్ పరివార్ అండగా నిలుస్తుంది అని మా కిసాన్ పరివార్ శక్తి మేరకు డోర్నకల్ నియోజకవర్గ ప్రజల ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని డాక్టర్ వివేక్ ప్రార్థించారు. ప్రత్యేక మొక్కలు చెల్లించుకోని తెలంగాణ మానుకోట జిల్లా ప్రజలందరికీ ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల డోర్నకల్ మండలంలో గాయపడిన జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ ను సన్మానించిన కురవి మండల జర్నలిస్టులు. ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ కురివి మండలం కోఆర్డినేటర్ గుగులోతు శివ వర్మ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ సీరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్ మరిపెడ మండల కోఆర్డినేటర్ ఎడెల్లి వెంకన్న వెంకటేశ్వర్లు డోర్నకల్ మండల కోఆర్డినేటర్ రామ్మూర్తి గొడుగు శ్రీనివాస్ రంగన్న గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలలైనా మరమ్మతులకు నోచుకోని బ్రిడ్జి



**అక్షరవిజేత తిరుమలాయపాలెం** మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయిన మున్నేరు బ్రిడ్జికి అధికారుల నిర్లక్ష్యంతో నేటికీ మరమతులు కూడా చేయలేదు అధికారుల నిర్లక్ష్యానికి ఇదే సాక్ష్యం పాలేరు నియోజకవర్గ పరిధిలోని రాకాసిరాల తండా బ్రిడ్జి పరిస్థితి సాక్ష్యం మంత్రిగారు ఎలాగాలో అధికారులు నిర్లక్ష్యం ఎలా ఉందో ప్రత్యక్ష సాక్ష్యం కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు వివిధ శాఖల అధికారులు రాకాసిలతాండ గ్రామాన్ని పరీక్షించి నేటికీ 40 రోజులు దాటుతున్న తాత్కాలిక మరమతులు కూడా నోచుకోక ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో తాత్కాలిక మరమతుల్ని జరిపించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నాను ఈ ప్రాంతాల్లో కరెంటు స్తంభాలు వందలాదిగా కూలిపోయి నేటికీ రెండు నెలలుగా వస్తున్న సరియైన సరైన విద్యుత్తు 5 గంటల పాటు నిరంతరం ఇవ్వడం లేదు విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఈ ప్రాంత అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు చాలా ఇబ్బందికరంగా తయారైనది. ఇకనైనా జిల్లా అధికార యంత్రాలు జరిపి ఈ బ్రిడ్జిపై ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు సాయంత్రం వచ్చే ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నది ఇకనైనా అధికార యంత్రాంగం మొత్తం కేంద్రీకరించి ఆ బ్రిడ్జిని ఆ గుంటను కూర్చాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నాను

# కలోత్సవ కార్యక్రమంలో కనపరిచిన విద్యార్థులు



**అక్షర విజేత వాజేడు** వాజేడు మండల కేంద్రంలోని వాజేడు నాగారం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన కళోత్సవంలో థియేటర్ అంశం రెండు విభాగాలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మండల విద్యాశాఖాధికారి టి.వెంకటేశ్వర రావు మరియు ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది."అలెగ్జాండర్ పురుషోత్తముడు" ఇంగ్లీష్ డ్రామాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,రాష్ట్ర స్థాయికి ఎంపికైన కె.మోహన్ తేజ,కె. రాహుల్,బి.రిషి,సి.హెచ్.మహేష్,ఆర్.లోకేష్ లకు మరియు "ఆది మానవుడు ప్రకృతి పరిరక్షకుడు"సోలో అంశంలో మూకాభినయం చేసి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన జి.కౌశిక్ కు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.మండల విద్యాధికారి,మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంగ్లీష్ డ్రా మాలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించి,రాష్ట్ర స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, చల్లగురుగుల మల్లయ్య,రంగు ఆనంద్ పోరిక రవికుమార్, నూనావత్ శ్రీకాంత్, బొగ్గం కుమార్ బాబు, కంచు ప్రభాకర్,తెల్లం రాజ్యలక్ష్మి, షిండే రాజేష్, కోకిల శ్రీరంగం, జర్పుల వస్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన ఎస్సై పేరు తో కాంగ్రెస్ నాయకుల ఫోటో ఏంటి....?



**అక్షరవిజేత సంగెం** సంగెం మండలం గ్రామానికి చెందిన గుండేటి మహేష్ అనారోగ్యంతో మృతి చెందాడు వారి కుటుంబ సభ్యులను ఎస్సై ఓదార్చారు మానవత దృక్పథంతో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన సంగెం ఎస్సై లావుడ్య నరేష్

ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది ఆర్థిక సహాయం చేసిన ఫోటోలో ఎస్సై లేకపోవడం గమనార్థం దీనిపై స్థానిక ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి రమేష్, ఆగపాటి రాజు ఏపీఆర్, గుండేటి శ్రీకర్, చిలకలపల్లి అనిరుద్, గుండేటి లవ్ కుమార్, గుండేటి కోర్నెల్, గుండేటి రాజు, కుమార్ భాస్కర్ ప్రవీణ్ తదితరులు హాజరయ్యారు

# రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ ప్రదర్శన



**అక్షర విజేత రామకృష్ణాపూర్** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల స్మరకోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహిస్తున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం శ్రీనివాసులు (ఐజి) ఐపీఎస్ , మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ రాజశేఖర్ ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ ఓపెన్ హౌస్ లో పోలీస్ స్టేషన్లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, హిస్టరీ షీట్స్ ,స్టేషన్ లాకప్, స్టేషన్లో ఉపయోగించే ఆయుధాలు, డయల్ 100 వ్యవస్థ పనిచేయు విధానం,పోలీసు వారి యొక్క ముఖ్య విధులు, పోలీస్ యూనిఫాం, ట్రాఫిక్ రూల్స్, నూతన చట్టాలు ఇతర అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా పోలీసులు రోజువారి విధుల్లో అత్యంత కీలకంగా వ్యవహరించే కమ్యూనికేషన్ విధానం వివరించి విద్యార్థులచే పోలీస్ కంట్రోల్ రూమ్ చేత మాట్లాడించడం జరిగింది.

ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరైన విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆసక్తి వ్యక్తపరుస్తూ పోలీసు వారితో కలిసి పోలీస్ వ్యవస్థ యొక్క పనితీరు గురించి తెలుసుకొని ఆనందం వ్యక్తపరిచారు.

# మణికంఠ ఆర్గానిక్ మిల్క్ పాయింట్ ను ప్రారంభించిన...

– అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



**అక్షరవిజేత, శంకర్ పల్లి** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పక్కన శ్రీమణికంఠ ఆర్గానిక్ మిల్క్ పాయింట్, ఐస్ క్రీమ్ పార్లర్, డ్రై ఫ్రూట్ షాప్ ను బుధవారం రోజున శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ యువత తమకు నచ్చిన రంగంలో కష్టపడి పైకి రావాలని స్పీకర్ అన్నారు. షాపు యజమాని సామ మల్లారెడ్డిని తమ కుటుంబ సభ్యులను స్పీకర్ అభినందించారు. అనంతరం స్పీకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్ వివిధ పార్టీల నాయకులు, అభిమానులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ టౌన్ సీఐగా రాజేంద్రప్రసాద్



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** కాగజ్ నగర్ పట్టణ నూతన సీఐగా పల్నాటి రాజేంద్ర ప్రసాద్ బుధవారం నియమితులయ్యారు. కాగజ్ నగర్ టౌన్ సీఐగా పని చేస్తున్న తుత్తూరు శంకరయ్యను ఐజీపి మల్టీ జోన్–1. హైదరాబాద్కు బదిలీ చేయగా ఆయన స్థానంలో రామగుండం ట్రాఫిక్ విభాగం పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న పల్నాటి రాజేంద్రప్రసాద్ ను కాగజ్ నగర్కు బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# కర్ర లారీలను అడ్డుకున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం వంజిరి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద ఎస్పీఎం యజమాన్యానికి, లారీ అసోసియేషన్ యజమాన్యం మధ్య వాగ్వాదం జరిగింది. గత నెల రోజులుగా లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ధర్నా చేస్తుండగా నేడు కర్ర లారీలను అడ్డుకోవడం జరిగింది. లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెన్న కిషోర్ బాబు రోడ్డుపై లారీకి అడ్డంగా పడుకొని తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నిరసన చేపట్టారు.

# నేడు 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం ఆదేశాల మేరకు టౌన్ సీఐ శంకరయ్య ఆధ్వర్యంలో బుధవారం 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు టౌన్ సీఐ తుత్తూరు శంకరయ్య తెలిపారు. టౌన్ పోలీస్ స్టేషన్ నుండి లారీ చౌరస్తా, రాజీవ్ గాంధీ చైరస్తా, గ్మేయిన్ మార్కెట్ నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు ఈ క్యాండిల్ ర్యాలి కొనసాగుతుందని సీఐ పేర్కొన్నారు. ఈ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

# అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

-నివాళులర్పించిన తహసిల్దార్ పీవీ రామకృష్ణ



అక్షరవిజేత తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన పిండిప్రోలు సీనియర్ వీఆర్ఏ పూజ శాంతమ్మ 70 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది మృతి వార్త తెలుసుకున్న మండల తహసిల్దార్ పివి రామకృష్ణ, ఏ ఎస్ ఓ రామకృష్ణ శాంతమ్మ భౌతికయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మృతురాలకు కుమార్తె కుమారుడు మృతిచెందగా ముగ్గురు కుమార్తెలు కలరు ఈ కార్యక్రమంలో వీఆర్ఏల ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎస్ కే అజీజ్. కొలిశెట్టి వీరయ్య చంద్రయ్య.కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎదురెదురుగా మోటార్ల సైకిళ్లు ఢీ



అక్షరవిజేత తిరుమలాయపాలెం రెండు మోటార్ సైకిళ్లు అతివేగంగా ఎదురెదురుగా వచ్చి ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి మండల పరిధిలోని బీరోలు పాఠశాల సమీపంలో బీరోలు గ్రామానికి చెందిన పడిశాల వెంకటేష్ బోళ్ల గణేష్ ఇద్దరూ యువకులు తమ మోటార్ సైకిల్ పై ఎదురు ఎదురుగా వచ్చి ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్రగాయాలు కావటంతో క్షతగాత్రులను 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# మైసంపల్లి గ్రామంలో గడ్డివాములో కొండచిలువలు కలకలం



అక్షర విజేత నంగునూరు:- నంగునూరు మండలం పల్లి గ్రామంలో గడ్డి వాము వద్ద రెండు కొండ చిలువలు వచ్చిన సంఘటన కలకలం రేపాయి కరేడ్ల శ్రీనివాస్ తన వ్యవసాయ బావి వద్ద గడ్డి వాము వద్ద రెండు కొండ చిలువలు కనిపించాయి దీంతో తక్షణమే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు సమాచారం ఇవ్వగా వెంటనే స్నేక్ క్యాచర్స్ ముగ్గిరిని పంపగా వారు వచ్చి జాగ్రత్తగా పట్టుకొని సంచిలో వేశారు స్థానికులు భయాందోళనకు గురికగా స్నేక్ క్యాచర్స్ కొండ చిలువలు పట్టుకున్న తరువాత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# మండలంలోని వివిధ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!

-ప్రజా ప్రతినిధులు అధికారుల ఆధ్వర్యంలో!!





అక్షర విజేత, శివంపేట. శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి శివంపేట మండల ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి వద్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనాలని, వరి పంట దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా మొలకెత్తిన ధాన్యం కొనుగోలు చేయకపోతే రైతుల తరఫున పోరాడుతామని హెచ్చరించారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ రైతులను నిలువుగా మోసం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్, శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్ బాయ్ మరియు మండలంలోని టిఆర్ఎస్ నాయకులు మండల అధికారులు, రైతులు తదితరులు వద్ల కొనుగోలు కేంద్రంలో పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాల కోసం ప్రభుత్వ భూమిని కాపాడుకోవాలి! అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు!!





అక్షర విజేత, శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని కొంతాన్ పల్లి గ్రామంలో 338 మరియు 339 సర్వేనెంబర్ గల అసైన్మెంట్ భూములను మరియు ఫిషర్స్ మెన్స్ గుల్ల కుంటలను అక్రమంగా నిర్మిస్తున్న ఫామ్ హౌస్ వెంచర్స్ ని తనిఖీ చేసిన మెదక్ అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు శివంపేట్ ఎమ్మార్వో కమలాద్రి చారి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం ప్రభుత్వ భూమిని కాపాడుకోవాలని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి , తాజా మాజీ సర్పంచ్ గైనిబైటి శ్రీనివాస్ గౌడ్ ,ఉప సర్పంచ్ ఆకుల శివకుమార్ ,మాజీ సర్పంచ్ జంగం దేవలింగం ,వార్డ్ మెంబర్ గుండు శంకర్ ,జాలి ,మండల్ గామ శ్రీనివాస్ మెదక్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ ఆకుల నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దిపల్లి వెంకటేష్ ,బట్టు రాజు ,బొల్లారం శివకుమార్ ,కుల్ల అనిల్ కుమార్, బొల్లారం వికాస్ ,కుల్ల వెంకటేష్, కాలకంటి నర్సింలు, కాలకంటి శ్రీకాంత్ ,కుమ్మరి మహేష్ , మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల కుటుంబాలకు సందర్శించిన పట్టణ సీఐ



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈరోజు పట్టణ సీఐ రాజశేఖర్ సందర్శించి పరామర్శించారు. పోలీసు అమరుల కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది, పోలీసు కుటుంబాల సంక్షేమానికి అధికారులు కృషి చేస్తారు అని పట్టణ ఇన్స్పెక్టర్ తెలిపినారు. పోలీసు అమరులు హెడ్ కానిస్టేబుల్ బడేసాహెబ్, హెూంగార్డు మహేశ్వర్ చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులు ఘటించారు.

కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, పోలీసు సంఘం సభ్యులు వెంకన్న, ఏ ఎస్ ఐ శంకర్, అమరుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

నకిరేకల్ లో నివాసం ఉంటున్న పోలీసు అమరవీరులు కానిస్టేబుల్ లింగయ్య కుటుంబ సభ్యులను ఎస్పి ఆదేశాల మేరకు సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. కానిస్టేబుల్ లింగయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com